శ్రీశ్రీశ్రీ సీతారామాలయ పునఃప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామాలయ పునః ప్రతిష్ట ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్ర డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు హాజరై సీతారాముల వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

క్షయ లేని సమాజం అందరి లక్ష్యం కావాలి

జిల్లా కేంద్రంలో ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం: క్షయ లేని సమాజం అందరి లక్ష్యం కావాలని ట్రైనీ సహాయ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్ పేర్కొన్నారు. ప్రపంచ టి.బి.దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యీ వ్యాధిపై ప్రజల్లో నెలకొని వున్న అపోహలను తొలగించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఇది పూర్తిగా నయం చేయదగిన వ్యాధి అనే అంశంపై తగిన అవగాహన కలిగించాల్సి వుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ప్రస్తుత పరిస్థితుల్లో యీ వ్యాధి నిర్ధారణ మరింత సులువుగా మారిందని, దీనిని వినియోగించుకొని ప్రతి కేసును గుర్తించడం ద్వారా యీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించగలమన్నారు. యీ వ్యాధి నయం చేసేందుకు ప్రభుత్వమే రోగులకు పూర్తిస్థాయిలో మందులు అందజేస్తోందని, వాటిని వైద్యులు సూచించిన విధంగా వినియోగించి వ్యాధిగ్రస్తులు యీ వ్యాధి నుంచి విముక్తి పొందాలన్నారు. జిల్లాలో పది మండలాల్లో క్షయ వ్యాధి చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి వ్యాధిగ్రస్తునికి నెలకు రూ.500 సహాయంగా అందజేయడం జరుగుతుందన్నారు. యీ సందర్భంగా జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించి, క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. క్షయవ్యాధిని కనుగొన్న రాబర్ట్ కోచ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎస్.భాస్కరరావు మాట్లాడుతూ సకాలంలో వ్యాధిని గుర్తించి మందులు వేసుకుంటే వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. ఆధునిక పద్ధతుల్లో క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నందున టి.బి.నిర్ధారణ సులభతరమైందని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.గౌరీశంకర్ అన్నారు. ప్రతి గర్భిణీ ప్రసవం అయిన వెంటనే శిశువుకి బి.సి.జి. టీకా తక్షణమే వేయిస్తే ముందు టి.బి. వ్యాధి సోకకుండా నియంత్రించగలమన్నారు. జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారిణి డా.రాణి మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా యీ వ్యాధి నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. యీ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎవరికి త్వరగా వ్యాపిస్తుంది, యీ వ్యాధి వల్ల శరీరంలో ఏ అవయవాలు ప్రభావితమవుతాయనే అంశాలను వివరించారు. యీ కార్యక్రమంలో పలువురు వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఐదుగురు పందెం రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-వేపాడ: వేపాడ మండలంలోని సోంపురం గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మ తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కోడిపందెం శిబిరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను పట్టుకున్నట్టు వల్లంపూడి ఎస్సై కే రాజేష్ తెలిపారు. గ్రామదేవత పండగను పురస్కరించుకొని కోడిపందాలు నిర్వహిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి ఐదుగురు పందెం రాయుళ్ళను మూడు కోడిపుంజులను, వారి నుంచి ఎనిమిది వందల రూపాయలు స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సూరిబాబు, కానిస్టేబుల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి బెల్లాన ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణం రిక్షా కాలనీ, కొత్త అగ్రహారంలో లినిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్(పెదబాబు) పాల్గొన్నారు. విజయనగరం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ ఈ రోజు చీపురుపల్లి పట్టణంలో రిక్షా కాలనీ,కొత్త అగ్రహారంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయ నగరం పార్లమెంట్ సభ్యులు విజయనగరం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్(పెదబాబు) విజయనగరం జిల్లా వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ చీపురుపల్లి పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశమిస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతా...

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 6, 7 డివిజన్ ప్రాంతాలలో జరిగిన ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. దాసన్నపేట కాపు వీధి వద్దనున్న వాటర్ ట్యాంక్ నుండి ప్రారంభమైన ఎన్నికల ప్రచారం ఇంటింటికి చేరింది. ప్రతి ఇంటికి వెళుతుంటే కోలగట్లకు అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు హారతులు ఇచ్చి కుంకాలుదిద్దారు. అన్ని వర్గాల ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపి, పూల వర్షాన్ని కురిపించారు. మరోసారి తనను శాసనసభ్యునిగా అవకాశమిస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా 7వ డివిజన్ కార్పొరేటర్ పొంతపల్లి మాలతి, జోనల్ ఇంచార్జ్ బాడసింగి ఈశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత, అందరి ఆశాజ్యోతి కోలగట్ల వీరభద్ర స్వామి విజయానికి ప్రతి ఒక్కరు ఉత్సాహాన్ని చెపుతున్నారన్నారు. అభివృద్ధి ఏంటో ఐదు సంవత్సరాల్లో చేసి చూపించారన్నారు. అలాగే నగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తీసుకువెళ్లారని అన్నారు. ప్రధాన జంక్షన్ల అభివృద్ధితో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడే విధంగా మార్చారని కొనియాడారు. రహదారులను విస్తరించి నగరవాసులకు సౌకర్యవంతమైన రాకపోకలకు శ్రీకారం చుట్టారని అన్నారు. మరోసారి ఆయనను గెలిపించినట్లయితే ప్రజలకు మరింత మంచి చేకూరుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, రెడ్డి గురుమూర్తి, 6వ డివిజన్ కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి, మాజీ కౌన్సిలర్ కోరాడ సూర్య ప్రభావతి, వైసీపీ నాయకులు పొంతపల్లి గోపి, మజ్జి శ్రీను, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి

నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ తిరుమలరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమల రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఓటు పై ప్రజలందరికీ ఓటు యొక్క ఆవశ్యకత, విశిష్టత గూర్చి అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టారు. విజ్జి స్టేడియంలో వరకు ర్యాలీ నిర్వహించి, నగరపాలక సంస్థ ఉద్యోగులు సిబ్బంది మానవహారంగా ఏర్పడి ఓటు యొక్క ప్రాధాన్యత గూర్చి చైతన్య పరిచారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ తిరుమలరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం ఉంటిదని అన్నారు. ఓటుకు మించిన ఆయుధం వేరొకటి లేదని అన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా పోలింగ్‌రోజున తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ, సలీం రాజు, రామకృష్ణ, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీబీ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-కొత్తవలస: మండలంలోని వియ్యంపేట పీహెచ్సీ పరిధిలో ఆదివారం ప్రపంచ టీబీ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. పిహెచ్సీ వైద్యాధికారి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. టిబి అంతం-దేశం పంతం అనే నినాదం తో ర్యాలీ చేపట్టారు.చుట్ట, బీడీ, సిగరెట్ ఈ వ్యాదికి మూలకారనమని పేర్కొన్నారు. అత్యాధునిక మందులు టిబికి అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి పద్మావతి, హెచ్ఎస్ ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

బోండ పల్లిలో మండల పార్టీ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరం నియోజక వర్గం బోండపల్లి మండలంలో ఆదివారం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ సమీపంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వ హించారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖకు మకాం మారుస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి భూ కుంభకోణాల కోసమేనని విశాఖ కేంద్రంగా డ్రగ్స్ మాఫియాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేయాలని యువతను డ్రగ్స్ మత్తులో ముంచి రాష్ట్రాన్ని లూటీ చేయడానికి జగన్‌రెడ్డి ప్రయత్నించడం జరుగుతుందని అందరూ ఐక్యతగా పనిచేయాలని ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రానికి టిడిపి జనసేన బిజెపిల ప్రభుత్వం అవసరమని లేకుంటే ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలవుతుందని తెలిపారు అందుకని అందరూ కలిసి పని చేద్దాం కలిసి గెలుద్దాం అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన పిఏసి సభ్యురాలు పడాల అరుణ జనసేన గజపతినగరం నియోజకవర్గ సమన్వయకర్త సురేష్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీ షిర్డీ సాయి ఆలయ 18వ వార్షికోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-వంగర : శ్రీ షిర్డిసాయిబా ఆలయం 2006 మార్చి 15న మద్దువలస.శ్రీ సంజీవిని పర్వతంపై కొలువై 17 సంవత్సరాలు గడిచిన కారణంగా ఈ నెల 25న సోమవారం పౌర్ణమి నాడు 18వ వార్షికోత్సవ సంబరాలు నిర్వహించనున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 5-00 గంటల నుండి ప్రత్యేక పూజ, అభిషేకముల నిర్వహించబడునని తెలియజేశారు. సాయినాథుని అభిషేకం, జ్ఞానవాహనాధ శోడశకర్మలు, దత్తాత్రేయుని హోమం, సాయినాథుని హోమం, అన్నదాన కార్యక్రమం, దీపారాధన సేవ సాయినాథుని ఊరేగింపు, పవళింపుసేవ తదితర సేవలు జరుపబడును. ఉదయం 8-00 గంటల నుండి గీతా భక్తులచే భగవద్గీతాపారాయణం, సత్సంగము నిర్వహించబడును. కావున భక్తజనులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సాయినాధుని కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నామని ఆయ నిర్వహణ కమిటీ పేర్కొంది. ఆలయ ప్రాంగణంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ తెలిపారు.

పాఠకుల ఇంటి వద్దకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆశయ సంస్థ

విశాలాంధ్ర- చీపురుపల్లి: చీపురుపల్లి ఆదర్శ డిగ్రీ కాలేజ్ వసతి గృహం విద్యార్థులకు ఆశయ.యూత్ అసోషియేషన్, ఆశయ రూరల్ లైబ్రరీ, ఆశయ మొబైల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో పుస్తక పఠనం పెంపొందించడానికి పాఠకుల చెంతకే పుస్తకాలు పంపిణీ, ఫోన్ చేసిన విద్యార్థుల వద్దకు వెళ్ళి పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ అయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఫోన్లు ప్రభావం నేటి విద్యార్థులలో, యువత పై చాలా ఎక్కువ ప్రభావం చూపిస్తున్నది కోద్ది సంవత్సరాల క్రితం చిన్నతనంలో కథల పుస్తకాలు ఇచ్చి బొమ్మలు చూపించేవారు. నేటి తరం సెల్‌ఫోన్లు ఇచ్చి అందులో బొమ్మలు చూపిస్తున్నారు. నేటి బాల్యంలో చాలా మందికి కంటిచూపు సమస్యలు చాలామంది ఎదుర్కొంటున్నారు . కనుక పుస్తకాలు చదవాలని వాటి ద్వారా విలువలు పొందాలని మన మొబైల్ లైబ్రరీ ద్వారా గ్రామాల్లో పర్యటన చేస్తు ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ,ఎవరైనా ఫోన్ చేస్తే పాఠకుల ఇంటి వద్దకు వచ్చి 30 రోజులు పుస్తకాలు ఇచ్చి చదివించడం జరుగుతుందని, పుస్తకాలు చదవడం ఇష్టం వున్న. వారు మాకు ఫోన్ 9440937200 చేస్తే తాబె మీ ఇంటి వద్దకు వచ్చి మీకు పుస్తకాలు అందించడం జరుగుతుందని ప్రతి రోజు సాయంత్రం 6.30 నుండి 8.గంటల.వరకు ఆదివారం ఎప్పుడు అయినా ఫోన్ చేయగలరని కొరారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియేట్ ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-భోగాపురం: ఆదర్శ కళాశాలలోఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి 2024-25 విద్యా సంవత్సరం కోసం దరఖాస్తులు ప్రారంభించబడ్డాయని భోగాపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు .ఈ సంవత్సరంలోఇంటర్మీడియేట్ ప్రవేశానికి విద్యార్థులు మార్చ్ 27 నుంచి మే 22 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 10వ తరగతిలో వచ్చిన మార్కులు, రిజర్వేషన్ అనుసరించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. అలాగే ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుం దన్నారు. విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం దరఖాస్తులో ఫోటో అతికించి విద్యార్థుల 10వ తరగతి హాల్ టికెట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, రేషన్ కార్డు ను పాఠశాలకు అందించాలని కోరారు.

కణపాకలో 'జయహో బీసీ'

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచనల మేరకు విజయనగరం మండలం క్లస్టర్ 11 ,46వ డివిజన్ కణపాకలో 'జయహో బిసి' కార్యక్రమం బీసీ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వైకాపా ప్రభుత్వంలో బీసీలకు చేస్తున్న అన్యాయాలు, బీసీలపై దాడులు వంటి విషయాలపై చర్చించి తెలుగుదేశం పార్టీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతుగా బీసీలందరూ నిలిచి సైకిల్ గుర్తుపై ఓటువేసి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ని గెలిపించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కంది మురళీనాయుడు, కోండ్రు శ్రీను, మాడిమి దేవేంద్రనాథ్, ముద్దాడ చంద్రశేఖర్, బోను కుమార్, పట్నాల వెంకటేష్, మరిచెర్ల చిట్టితల్లి, మురళీశంకర్, మైలపిల్లి పైడిరాజు, కర్రీ సత్యనారాయణ, కిలారి రాంబాబు, అట్టాడ శ్రీనివాసరావు, ముదనర్ల శ్రీను, కోండ్రు కృష్ణవేణి, బీసీ కులవృత్తులవారు మరియు బీసీ వర్గాల ప్రజలు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 17వ వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర -డెంకాడ: డెంకాడ గుణుపూర్ గ్రామాలలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో 17వ వార్షిక బ్రహ్మో త్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలియజేశారు కావున భక్తులందరూ స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు కార్యక్రమ వివరాలు తెలియజేస్తూ 26 -3- 2004 మంగళవారం శ్రీ విశ్వకేశనం ఆరాధన అంకురార్పణం అగ్ని ప్రతిష్ట ధ్వజారోహణం మంగళ శాసనం తీర్థ ప్రసాదాలు వినియోగం సాయంత్రం నిత్య విశేష హెూమములు అనంతరం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక తిరు కళ్యాణము శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు భక్తులు సమర్పణ 27న శ్రీ సద్గురు హెూమం సమస్త కోరికలు తీర్చుటకు సర్వవిధ దోషాలు నివారణకు హెూమం జరుపబడును అనంతరం పండిత సదస్సు హృదయాన్ని వినోదం దొంగల దోపిడీ ఉత్సవం మంగళ శాసనం తీర్థ ప్రసాద వినియోగం చక్రస్థానం నిర్వహించబడును.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంధాల యంలో ఆదివారం చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి అని స్థానిక గ్రంధాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి అన్నారు.గ్రంధాలయంలో ఆదివారం నిర్వహిం చిన కార్యక్రమం సందర్భంగా చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించడం అయింది. పిల్లలతో కథలు పుస్తకాలు, పురాణ, ఇతిహాసాలు గ్రంధాలయంలో ముఖ్య అంశాలను చదివించడం జరిగింది. చిల్డ్రన్స్ క్లబ్ లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం అయింది.

ఎస్‌కోట నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో .. : గొంపకృష్ణ

- నియోజకవర్గంలో నిస్తేజంగా ఉన్న టీడీపీకి జవసత్వాలు తెచ్చా...
- తొలుత టిక్కెట్ నాకు ప్రకటిస్తున్నట్టు టీడీపీ అధ్యక్షుడు అచ్చన్న, సత్య దామచర్ల వెల్లడి
- రాత్రికి రాత్రి ఏం జరిగిందో నా టిక్కెట్ మార్చేశారు....

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట నియోజక వర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు యువనేత గొంప క్రిష్ణ వేలాదిమంది ప్రజలు, కార్యకర్తలు, నాయకుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఎస్.కోటలోని గొంప కార్యాలయం ఆవరణలో ఆదివారం సాయంత్రం సభ నిర్వహించారు. అనంతరం గొంప కార్యాలయం నుండి దేవి జంక్షన్ వరకు వేలాదిమందితో ర్యాలీ చేశారు. జై గొంప..జై జై గొంప నినాదాలు ఎస్.కోట పట్టణంలో ప్రతిధ్వనించాయి. ముందుగా సభలో గొంప క్రిష్ణ మాట్లాడుతూ నేను సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చాను. ఎస్.కోట నియోజకవర్గంలో నిస్తేజంగా ఉన్న తెలుగుదేశం పార్టీకి రెండేళ్ల పాటు పూర్తి స్థాయిలో కష్టపడి జవసత్వాలు కల్పిస్తే టిక్కెట్టును నాకు కాకుండా వేరే అభ్యర్థిని ప్రకటించి అధిష్టానం ద్రోహం చేసిందన్నారు. ఇక నేను నియోజకవర్గ పరిధిలోని పేదల కోసం కార్పొరేట్ ఆసుపత్రిని నిర్మించి సేవ చేయనున్నానని, అలాగే నిరుద్యోగ యువత కోసం శిక్షణా కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు, పేదల కోసం సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తానని తెలిపారు. నేను మీలో ఒక్కడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాల్గొంటానని హామీ ఇచ్చారు. మీరందరి సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు.

- టీడీపీ ప్రకటించిన ఇక్కడి అభ్యర్థి అవినీతి చిట్టా విప్పిన గొంప..

తెలుగుదేశం పార్టీ ఇక్కడ ప్రకటించిన అభ్యర్థి తిరుపతి దర్శనం లేఖలు, విద్యుత్ సబ్ స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు అమ్ముకున్నారు. పనులు చేసే కాంట్రాక్టర్లు నుండి లంచాలు బొక్కేశారు. రైతు రథం పథకంలో రైతులకు మంజూరు చేసిన ఒకొక్క ట్రాక్టరుకి రూ.20వేల చొప్పున నొక్కేశారు. రాయల్ సిటీ, ఇతర లే ఔట్లలో రియల్ ఎస్టేట్ దందా చేసి పెద్ద ఎత్తున సొమ్మును దోచేశారు. అలాంటి అవినీతి మరకలు ఉన్న వ్యక్తికి ఇక్కడ టిక్కెట్ కేటాయించి సేవా కార్యక్రమాలతో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లిన నాకు తీరని ద్రోహం చేశారు. అందుకే మీ అందరి అభిప్రాయం మేరకు ఇండిపెండెంట్ గా నిలుస్తున్నా అని ప్రకటించారు.

- గొంప క్రిష్ణకు జన నీరాజనం..

యువనేత గొంప క్రిష్ణకు తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ప్రకటించకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తూ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి వేలాదిమంది అభిమానులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి మద్దతు తెలియజేసారు. జై గొంప అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గొంప క్రిష్ణను భుజానికెత్తుకొని అభిమానులు మోసుకుని ర్యాలీలో, సభలో కలియతిరిగారు. ఇప్పటికైనా టీడీపీ అధిష్టానం నియోజకవర్గంలో పనిచేసిన నేత గొంప క్రిష్ణను గుర్తించి టిక్కెట్టును ఇవ్వాలని నియోజకవర్గ పరిధిలోని నాయకులు సభలో డిమాండ్ చేశారు. లేకుంటే తమ తడాఖా చూస్తారని హెచ్చరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో గొంప మాట్లాడుతూ టిక్కెట్ నాకే అంటూ టీడీపీ అధ్యక్షుడు అచ్చంనాయుడు, విశాఖ రీజినల్ నేత సత్య దామచర్ల ఫోన్ లో తెలియజేశారని, ఇంతలోనే అధిష్టానం టిక్కెట్ మార్చేసి మోసం, ద్రోహం చెడిందంటూ దుయ్యబట్టారు. ఎస్.కోట, వేపాడ, జామి, కొత్తవలస, ఎల్.కోట నాయకులు టీడీపీ అధిష్టానం గొంప క్రిష్ణకు చేసిన ద్రోహంపై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసే గొంప క్రిష్ణను గెలిపించాలని పిలుపునిచ్చారు.

రైల్వే కమ్మి తొలగించి వాహనదారులకు, పాదచారులకు ప్రమాదాల బారి నుండి కాపాడండి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం రాజా కాలేజీ దారిలో ప్రజలు నడిచే రోడ్డు పక్కన రైల్వే కమ్మి ఉండటంతో పాదచారులు అనేకమంది చూడకపోవడంతో రైల్వే కమ్మి తగులుకొని పలువురు పాదచారులు కాళ్ళు కు తీవ్ర గాయాలు అవుతున్నాయి. ఆదివారం ఆ దారిని నడిచే వెలుతుండగా ఆ రైల్వే కమ్మి తగిలి పాదచారుడు కాలుకు తీవ్రగాయమైంది. సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి ఆ రైల్వే కమ్మి లోతుగా పాతడం కానీ, లేదా రైల్వే కమ్మి తీసివేసి పాదచారులకు, వాహనదారులకు ప్రమాదాల బారిన పడకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు.

నేలకు ఒరిగిన పంటను పరిశీలిస్తున్న జనసేన నేత విసినిగిరి

రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, నేలకొరిగిన అరటి, మొక్కజొన్న తదితర పంటలను జనసేన పార్టీ నాయకుడు విసనగిరి శ్రీనివాసరావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వ సాయం అందించాలన్న డిమాండ్ చేశారు. పరిహారం అందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందే వరకు జనసేన పార్టీ తరఫున పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కారణంగా మండలంలోని పత్తికాయవలస గ్రామంలో మీసాల సిమ్మి నాయుడు అనే రైతుకు చెందిన మూడు ఎకరాల అరటి తోట పంట చేతికి వచ్చే సమయానికి నేల కొరిగి పూర్తిగా ధ్వంసం అయింది. అలాగే కూనిబిల్లి గొల్ల కి సంబంధించి మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగింది .అలాగే ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కారణంగా నియోజకవర్గం లో రైతులు అందరూ తమ పంటలు నేల కొరిగి తీవ్రంగా నష్టపోయారు. వారందరికీ కూడా ప్రభుత్వం తరుపున నష్ట పరిహారం చెల్లిం చాలని జనసేన పార్టీ తరఫున చీపురుపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పత్తికాయవలస వెళ్లి రైతుల పంట పొలాలను పరిశీలించి సంబంధిత హార్టికల్చర్ అగ్రికల్చర్ అధికారులు కు తెలియచేశారు. పంట నష్టపోయిన రైతులకు అండ గా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మీసాల హరికృష్ణ జనసేన నాయకులు శంకర్ బాలి ప్రకాష్ వందాన భానుమూర్తి బైరెడ్డి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం గ్రామంలో అధికారులు ముమ్మరంగా పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారు. మురుగు నీటి కాలువలను,ప్రధాన వీధులను పారిశుధ్య కార్మికులు శుభ్ర పరుస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో కాలువలు శుభ్రపరిచిన అనంతరం కాలువలలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లి దోమలు వ్యాప్తి చెందకుండా అరికడుతున్నారు. ప్రధాన వీధులలో హైపో ద్రావణాన్నిపిచికారి చేశారు.ఈ సందర్భంగా.ప్రజలు ఇండ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పారిశుధ్య సిబ్బందికి సహకరించాలి. ఎక్కడైనా నీళ్లు నిలిచి మురుగు ఏర్పడితే సమాచారం ఇస్తే పరిష్కరిస్తామన్నారు. చెత్త బయట పారవేయకుండా ప్రభుత్వం అందజేసిన తడి చెత్త ,పొడి చెత్త డస్ట్ బిన్ లను వాడి పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.

నేడు హోలీ సంబరాలు

విశాలాంధ్ర-వంగర: నేడు సోమవారం నాడు హోలీ సంబరాలు ఘనంగా జరగనున్నాయి. రంగులు, బెలూన్స్ , లేదా కోడి గుడ్లు, టమాటా వంటివి వాటితో రంగుల కేళీ హోలీని ఆడుతారు . వివిధ ప్రాంతాల్లో హిందువులు జరుపుకునే పండగల్లో రంగుల పండుగ హోలీగా చెప్పాలి. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఈ రంగుల వేడుకలను జరుపుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. వివిధ ప్రాంతాల్లో వివిధ సాంప్రదాయాలకు అనుగుణంగా హోలీ పండుగను జరుపుకుంటారు. అయితే కొన్ని ప్రాంతాల్లో హోలీని ఐదు రోజుల పాటు జరుపుకుంటే.. మరికొన్ని ప్రాంతాల్లో రెండు రోజులు ఇలా రకరకాలుగా జరుపుకుంటారు. మన దేశంలో మాత్రమే కాదు హిందూ సనాతన ధర్మాన్ని పాటించే వారు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా హోలీ వేడుకలను వివిధ రూపాల్లో పేర్లతో జరుపుకుంటారు. కొన్ని చోట్ల పూలతో, మరికొన్ని చోట్ల రంగులు, గులాల్‌లతో హోలీ ఆడతారు. కొన్ని చోట్ల ధైర్యం, పరాక్రమం హోలీ వేడుకల్లో కనిపిస్తాయి. రంగుల గొప్ప పండుగ హోలీని ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజునగ్రామాలు, పట్టణాలు, సిటీల్లో వైభవంగా జరుపుకోవటాని కిసిద్ధంగా యువత అందరూ సిద్ధపడుతున్నారు. హోలీ అనేదిరంగులపండు గ, హిందువుల వసంత కాలంలో వచ్చే ఈ పండుగను ఇక్కడ,అక్కడ అనేకుండా రాష్ట్ర,దేశం అంతటా హోలీ సంబరాలు జరుపుకోనున్నారు. భారతదేశంలోనే కాకుండా, నేపాల్, బంగ్లాదేశ్, ప్రవాస భారతీయులు కూడా జరుపుకుంటారు. భారతదేశంలోని పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లలో దీన్ని దోల్‌యాత్రా లేదా బసంత-ఉత్సబ్ అని అంటారు. బ్రాజ్ ప్రాంతంలో భగవంతుడైన కృష్ణునికి సంబంధిత ప్రదేశాలైన మథుర, బృందావనం, నందగావ్, బర్సానాలలో ఘనంగా జరుపుకుంటారు. హోలీ ఉత్సవ రోజున, ప్రజలు రంగుల పొడిని, రంగు నీళ్ళను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ ఘనంగా జరు?జరుపుకుంటారు. ముందు రోజున హిరణ్యకశ్యపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తారు. దీనిని హోలిక దహన్ (హోలికను కాల్చడం) లేదా చోటీ హోలీ (చిన్న హోలీ) అని అంటారు.

హిరణ్యకశిపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవలీలతో తప్పించుకుంటాడు అందుకే భోగి మంటలు అంటిస్తారు. హోలిక ఈ మంటలలో దహనమయ్యింది,కానీ విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపారభక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించు కుంటాడు. ఆంధ్రప్రదేశ్లో లిక దహన్‌ను కామ దహనం అని అంటారు. వైష్ణవములో, రాక్షసులకు రాజైన హిరణ్యకశ్యపుడు, చాలా కాలం తపస్సు చేసి, తనను చంపడం ఇతరులకు దాదాపుగా అసాధ్యమయ్యేలా బ్రహ్మచే వరం పొందాడు. ఇతడిని "పగలు లేదా రాత్రి సమయంలో, ఇంటి లోపల లేదా బయట, భూమిపైన లేదా ఆకాశంలో, మనుషుల వలన, జంతువుల వలన, అస్త్రములు, శస్త్రములచే చావు లేకుండా వరాన్ని పొందాడు. దానితో అతడికి దురహంకారం పెరిగి, స్వర్గం, భూమిపై దాడి చేశాడు. ప్రజలు దేవుళ్ళని ఆరాధించడం మాని, తనను మాత్రమే పూజించాలని. ఆజ్ఞాపించ దీనికి విరుద్ధంగా, హిరణ్యకశ్యపుడి సొంత పుత్రుడైన ప్రహ్లాదుడు, భగవంతుడైన విష్ణువుకు భక్తుడు. హిరణ్యకశ్యపుడు పలు మార్లు బెదిరించినప్పటికి, ప్రహ్లాదుడు భగవంతుడైన విష్ణువుని ప్రార్థించేవాడని,ఇతడి నోటిలో విషం పోస్తే, అది అమృతంగా మారిందంటారు. ఏనుగులచే తొక్కించమని ఆదేశించినా అతనికి ఎటువంటి హాని జరగలేదు. ఆకలితో ఉన్న విష సర్పాలున్న గదిలో ఉంచినప్పటికీ జీవించ గలిగాడు. హిరణ్యకశ్యపుడు తన కొడుకును చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. చివరిగా, ప్రహ్లాదుడిని హిరణ్యకశ్యపుడి యొక్క సోదరి అయిన హోలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ఆజ్ఞాపించాడు.ఎందుకంటే మంటల నుండి రక్షించే శాలువాను ఆమె ధరించడం వలన ఆమెకి ఎలాంటి హాని జరగదు. ప్రహ్లాదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి, తనను రక్షించమని విష్ణువును రాధ , గోపికల హోలీ తరువాత భగవంతుడైన విష్ణువు నరసింహ అవతారంలో (సగం మనిషి, సగం సింహం) వచ్చి హిరణ్యకశ్యపుడిని సంధ్యా సమయంలో (పగలు లేదా రాత్రి కాని) అతని ఇంటి గడప మెట్లపై (లోపల లేదా ఇంటి బయట కాదు) తన యొక్క ఒడిలో కూర్చోబెట్టుకొని (ఆకాశంలో లేదా భూమి పైన కాదు) , తన యొక్క పంజాతో చీల్చి చెండాడినారు.

సిగపూర్ సిటీ చర్చిలో మట్టల ఆరాధన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో దాసన్నపేట వద్ద ఉన్న సింగపూర్ సిటీ లో ఉన్న సిటీ చర్చిపాస్టర్ రెవ.ఎల్. మధుసూదన్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ప్రార్ధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరాధనలో సంఘ సభ్యులందరు కలిసి, దాసన్నపేట నుండి సింగపూర్ సిటీ వరకు దావీదు కుమారునికి జయము జయము అంటు దేవుని సువార్త ప్రకటించారు. ఈ ప్రార్ధన కార్యక్రమంలో పాస్టర్ అనిత, కృపవతి, సంగీత మాధురి, మనోజ్, దినేష్, సురేష్, అనిల్, శ్రీను, బాలు మరియు సంఘము యొక్క చిన్నారులు, యూత్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ...

శ్రీ క్షేత్రంలో వైభవంగా మహాలక్ష్మి జయంతి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహాలక్ష్మి జయంతి ఉత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఆదివారం ఉదయం ఆదిలక్ష్మి అమ్మవారికి వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా అర్చన, పంచామృత అభిషేకాలు ,ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

వైసీపీ ని వీడి మండలంలో భారీగా జనసేన పార్టీ లో చేరిక

సుభిక్ష పాలన కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి

18 గ్రామాల వారు వైసిపి నుంచి జనసేనలోకి వెయ్యిమంది చేరిక

విశాలాంధ్ర-మెంటాడ: మండలం లోని ఇప్పలవలస పరిసర ప్రాంతాల్లో జనసేన సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుభిక్ష పాలన కావాలంటే జనసేన టీడీపీ బిజెపి పొత్తుల కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశం చింత కాశీనాయుడు అధ్యక్షతన జరిగింది. ఒక్కసారి అవకాశం ఇవ్వండని రాష్ట్ర ప్రజలను నమ్మించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి పాలనను అంతమొందించే వరకు కూటమిలో ఉన్న ప్రతి కార్యకర్త శ్రమించి కృషి చేయాలన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను నమ్మి పార్టీలో సుమారు 1000 మంది జనసేనలో చేరడం ఆనందదాయకమన్నారు. మీసాల పేట, గుర్ల, పెదమేడపల్లి, ఆంధ్ర, కొంపెంగి రాబంద చల్లపేట, కొండ లింగాల వలస ఇప్పలవలస, చింతాడ వలస, బుచ్చిరాజుపేట, ఉద్దంగి ,కుంటినవలస గ్రామాల నుంచి వైసీపీ పార్టీలో ఉన్న కార్యకర్తలు సుమారు 1000 మంది జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సమావేశానికి భారీ సంఖ్యలో జనం రావడం వైసిపి పార్టీని ఎంతగానో తిరస్కరిస్తున్నారో అర్థమవుతుంది. సమావేశంలో టిడిపి బిజెపి జనసేన నాయకులంతా కూటమి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణిని అఖండ మెజార్టీతో గెలిపించాలని గొంతెత్తి చాటి చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు విష్ణువర్ధన్, రాజశేఖర్, మండల సురేష్, పాండ్రంకి శ్రీను, టిడిపి నేతలు చలుమూరి వెంకటరావు, గెద్ద అన్నవరం, గొర్లె ముసల నాయుడు, రాయి పిల్లి రవిశంకర్, రాజుగోపాల్, బిజెపి నేతలు తాడ్డి సూర్యనారాయణ, మణిపూరి అప్పలనాయుడు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొప్పరవలసలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-వంగర: ప్రజలకు దాహార్తిని తీర్చటానికి మండుతున్న ఎండలను దృష్ట్యా మండలంలో కొప్పర వలసగ్రామం గ్రామం వద్ద అర్ అండ్ బీ రోడు పక్కన ఏర్పాటుచేశారు. ఆదివారం ఆ గ్రామానికి చెందిన జన సైనికులు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తూముల యోగేంద్ర, సాదేం రమేష్, రౌతు హరికృష్ణ, నార్జాన, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని చలివేం ద్రాన్ని ఏర్పాటు చేశారు.

గ్రామాల్లో శాంతిభద్రత పాటించాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కాగాం, వెలగవలస, అరసబలగ, పాముల వలస గ్రామాలను బొబ్బిలి సిఐ తిరుమలరావు, తెర్లాం ఎస్ఐ రమేష్ నాయుడు పర్యటించారు. ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల ప్రజలందరూ గ్రామాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని, రాజకీయ అల్లర్లు సృష్టించకుండా గ్రామాల్లో శాంతిభద్రత పాటించాలని, ఎన్నికల కోడ్‌ను ఎవరు ఉల్లగించ కూడదని గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ సిబ్బంది మరియు 60 మంది ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు

వైభవోపేతంగా అమ్మవారి జాతర ప్రారంభం

అమ్మవారి జాతరకు పోటెత్తిన భక్తులు

మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

విశాలాంధ్ర-చీపురుపల్లి: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పారిజాతర మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా ఆదివారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఉదయం తెల్లవారుజాము నుండి అమ్మవారి దర్శనార్థం భక్తులుబారులు తీరారు. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఆనవాయితీ ప్రకాంం అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఆలయం అమ్మవారి జాతర మరుచటి వారం ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవిందరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇప్పిలి అనంతం, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సూరికుమార్ తదితరులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

పెద్ద తాడివాడ వైసీపీ నుండి కూటమిలోకి చేరికలు

విశాలాంధ్ర డెంకాడ: వరుస చేరికలతో వైసీపీ నాయకుల గుండెల్లో మొదలైన గుబులు నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలంలోని పెద్ద తాడివాడ పంచాయతీ అధికార వైసీపీ పార్టీ నుండి జనసేన తెలుగుదేశం పార్టీలలోకి భారీ చేరికలతో పెద్ద తాడివాడలో జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి విజయకేతనం ఎగురవేసింది. ఈ చేరికలలో భాగంగా జనసేన పార్టీలోకి రామ్మూర్తి , చిన్న రాము వారి అనుచర వర్గం మరియు తెలుగుదేశం పార్టీలోకి చిరంజీవి రాజుగారు అనుచర వర్గం ఎంతో అట్టహాసంగా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. వీరందరికీ పెద్ద తాడివాడ ప్రజల సమక్షంలో జనసేన, తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి ఉమ్మడి అభ్యర్థి అయిన లోకం మాధవి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం డెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర రావు సభ అధ్యక్షతన ఘనంగా మొదలయ్యి వివిధ తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు ప్రసంగాలు కార్యకర్తల కేరింతలతో పెద్ద తాడివాడ దద్దరిల్లేలా ముగిసింది. ఈ సభలో జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన లోకం మాధవి మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలన్నీ అభివృద్ధి దిశలో దూసుకుపోతుంటే గత ఐదేళ్లగా ఆంధ్ర రాష్ట్రం అప్పుల పాలై, సంక్షేమానికి కూడా పూర్తిగా నోచుకోకుండా, అభివృద్ధి లేకుండా ఎంతోమంది యువత భవిష్యత్తుని కాలరాస్తున్న, జగన్మోహన్ రెడ్డి వారి ఎమ్మెల్యేల మీద లోకం మాధవి ధ్వజమెత్తారు. బొడుకొండ వల్ల గత 5 ఏళ్లలో ఎటువంటి అభివృద్ధి నెల్లిమర్ల నియోజకవర్గం లో జరగలేదని, కొండ కనిపించిన సెంటు భూమి కనిపించిన వదిలిపెట్టడని గత 5 ఏళ్లలో ప్రజలలో తిరగకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా 2019 ఎన్నికల నాడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా శ్రీ బడుకొండ అప్పలనాయుడు ఇప్పుడు వచ్చి ఓట్లు అడగడం ఏంటి అని మాధవి మండిపడ్డారు.అలాగే రాష్ట్రంలో వచ్చేది జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి ప్రభుత్వమేనని, నెల్లిమర్ల నియోజకవర్గంలో శ్రీమతి లోకం మాధవి ని గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ప్రతి ఒక్క నాయకుడిని ప్రజలని కోరడం జరిగింది. ప్రజలు హర్షధ్వానాలతో కచ్చితంగా నెల్లిమర్లలో ఎగిరేది జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి జెండానేనని, మన నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని ప్రతి ఒక్కరూ హర్షధ్వానాలతో వారి కేరింతలతో వ్యక్తం చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాజు గ్లాస్ గుర్తుని ప్రజలలోకి తీసుకొని వెళ్లి ఉమ్మడి అభ్యర్థి అయిన శ్రీమతి లోకం మాధవి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని. ఒక విద్యావేత్తగా పారిశ్రామికవేత్తగా ఉన్నటువంటి మహిళ మన నియోజకవర్గంలో శాసనసభ అభ్యర్థిగా పోటీ చేయడం ఎంతో హర్షించాల్సిన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ టిడిపి కార్యదర్శి ఐ.వి.పి రాజు , ఇచ్చాపురం నియోజకవర్గం అబ్జర్వర్ సువ్వాడ రవి శేఖర్ రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు , డెంకాడ మండలం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణిరాజు , పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గేదల రాజారావు మండల పార్టీ ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ లక్ష్మీ రాజ్, సర్పంచ్ పతివాడ శ్రీను తదితరుల, పైలా శంకర్ అట్టాడ ప్రమీల తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

వైకాపా సర్పంచ్ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్: విజయనగరం మండలం గుండాలపేట సర్పంచ్ కంది జగదీశ్వరి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కంది మహేష్, వార్డు మెంబర్లు తోపాటు 50 కుటుంబాల వారు ఈరోజు అశోక్ బంగ్లాలో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి సమక్షంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే పోటీ చేస్తా- మువ్వల శ్రీనివాసరావు

విశాలాంధ్ర-బొబ్బిలి : గత 15 సంవత్సరాలుగా బొబ్బిలి నియోజకవర్గంలో అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నన్ను పిసిసి అధ్యక్షురాలు వై స్ షర్మిల రెడ్డి ఆదేశిస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని . అలాగే బొబ్బిలి ప్రజలు కూడా మార్పు కోరి బొబ్బిలి అభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే 1956లో మున్సిపాలిటీగా ఆవిర్భవించి ఎదుగు బొదుగు లేకుండా ఉన్న బొబ్బిలి రూపురేఖలు పూర్తిగా 5 సంవత్సరాల్లో మార్చి వేస్తాను. లోకసత్త పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకులు దామోదర్ రావు అడిగినట్లుగా కాంగ్రెస్ పార్టీ తరపునుంచి ధైర్యంగా హామీ ఇచ్చి ఓట్లు అడుగుతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు మువ్వల శ్రీనివాసరావు అన్నారు బొబ్బిలి నియోజకవర్గం లో ఉన్న అనేక సమస్యలలో ముఖ్యమైన సమస్యలురోడ్లు విస్తరణ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ,100 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు, రైతు బజారు, గ్రంథాలయం, వేగావతి నదిపై పారాది, భోజరాజపురం, గొల్లాది గ్రామాల వద్ద వంతెనలు నిర్మాణం, గ్రోత్ సెంటర్ లో మౌలిక సదుపాయాలు, జూట్ మిల్లు, షుగర్ ఫ్యాక్టరీల కార్మికుల బకాయిలు చెల్లింపులు, మరియు పునరుద్ధరణ, లిరైతులకు సాగునీరు అందించడానికి తోటపల్లి ప్రధాన కాలువ నుంచి పిల్ల కాలువలు, లోచర్ల,రాముడు వలస గ్రామాలకు ఎత్తిపోతల పథకం, వెంగళరాయ సాగర్ ఆధునీకరణ, చివార కాలనీలకు మౌలిక వసతులు ఇలా అనేక సమస్యలు తీర్చే దానికి ఒక ఎమ్మెల్యేగా నిర్మొహమాటంగా ఏం చేయాలో నేను చేసి చూపిస్తానని మువ్వల తెలిపారు.

13వ తేదీనే పోలమ్మ ఆలయం వద్ద బోరుబావి శంఖుస్థాపన పూజలు పూర్తి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమలులోకి రాకమునుపే ఈనెల 13న మండలంలోని తిమిడి గ్రామం లో గల పోలమ్మ ఆలయం వద్ద బోరుబావి పనులకు శంఖుస్థాపన పూజలు పూర్తయ్యాయని, ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాణి పాల్గొన్నారని ఎంపీడీఓ ఏ ఏ సాంబశివరావు, తిమిడి సర్పంచ్ త్రినాధమ్మ వెల్లడించారు. శనివారం నాడు మా గ్రామంలోని పోలమ్మ ఆలయం వద్ద ఎటువంటి కార్యక్రమం జరగ లేదని, తప్పుగా నా వాట్సాప్ ద్వారా పాత న్యూస్ మెసేజ్ తప్పుగా వెళ్ళటం జరిగిందని జనసేన నియోజకవర్గ నేత వబ్బిన సన్యాసి నాయుడు విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ ఆదివారం స్పష్టం చేశారు.

పార్టీ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర- గజపతి నగరం: గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవనం పనులను ఆదివారం మధ్యాహ్నం జనసేన బిజెపి టిడిపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ పరిశీలిం చారు. పనులపై వివరాలను స్థానిక నాయకులకు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విజృంభిస్తున్న గవదబిళ్ళలు

విశాలాంధ్ర-భోగాపురం: మండల వ్యాప్తంగా గవద బిళ్ళల వైరస్‌తో చిన్నారులు విలవిలలాడు తున్నారు. చెవులకింద దవడ భాగాల్లో వాపు రావడంతో తలనొప్పి, కండరాల నొప్పి, కీళ్లనొప్పి, కీళ్లలో వాపు, నోరు తెరవలేకపోవడం,ఆకలి మందగించడం, జ్వరం లక్షణాలతో పిల్లలు బాధపడుతున్నారు. చిన్నపిల్లలకు గవదబిళ్ళలు సమస్య ఎదురైనప్పుడు వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్య చెప్పుకోలేక ఏడుస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ విషయం పోలిపల్లి పి హెచ్ సి వైద్యులు డాక్టర్ తిరుపతి స్వామి వద్ద ప్రస్తావించగా ప్రస్తుతం మంప్స్ వైరస్ మండలంలో వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లు గురించామన్నారు. వెంటనే ఈ వ్యాధి పిల్లలో వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సిబ్బందికి సూచించామన్నారు, గవదబిళ్ళలు వ్యాధి కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని లేకపోతే మరింత ఇబ్బందిపడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ వ్యాధి ఒకరి నుంచి ఒక వ్యాప్తి చెందుతుంది. జ్వరం తలనొప్పి నీరసించిపోవడం సమస్యలు ఎదురవుతాయి. ఇంట్లో ఒక చిన్నారి గవదబిళ్ళల బారిన పడితే మిగతావారికి వ్యాప్తి చెందే అవకాశాలుంటాయి. ఇలాంటి సమయంలో పిల్లలను ఇంట్లోనే ఉంచాలి. ఈ వ్యాధికి భయపడవద్దు అలాగని తేలిగ్గా తీసుకోవద్దని అన్నారు. ఈ వ్యాధితో బాధపడుతున్న పిల్లలను బడికి పంపకుండా ఇంట్లోనే ఉంచాలని, ఇంట్లో తయారుచేసిన తేలికపాటి ఆహారాన్ని అందించాలని పేర్కొన్నారు తగినంత మంచినీరు పండ్ల రసాలు ఇవ్వాలని సూచించారు.

వైభవంగా ముత్యాలమ్మ తీర్థ మహోత్సవం



ఉత్సాహంగా జరపనున్న సోమ, మంగళవారాల్లో తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి 67వ తీర్థ మహోత్సవం కీర్తి శేషులు జాగరపు పెద రామునాయుడు ఆశీస్సులతో ఆలయ నిర్వాహక కమిటీ సారథ్యంలో మొదటిరోజు ధూప దీప నైవేద్యాలతో వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అలాగే అదే రోజు మధ్యాహ్నం మూడు గంటలకు తీన్మార్ డప్పుల వాయిద్యం, రాత్రి ఎనిమిది గంటలకు శివ లఖీ ఈవెంట్స్ గాజువాక వారిచే డాన్సు బేబీ డాన్స్ నృత్యాలు అందరినీ విశేషంగా అలరించాయి. అలాగే 2న సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు గుర్రాల పరుగుల పందెం జరుగుతుంది. అదే రోజు రాత్రి 8 గంటలకు లఖీ రాక్స్ గాజువాక వారిచే డాన్స్ బేబీ డాన్స్ కడురమ్యంగా జరుగుతుంది. అలాగే 26వ తేదీ మంగళవారం ఎడ్ల పరుగు పందెం జరుగుతుంది. అలాగే అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు బాలనాగమ్మ బుర్రకథ చిన్నారి గ్రూపు శ్రీకాకుళం వారిచే జరుగుతోందని ఆలయ నిర్వహణ కమిటీ తెలిపారు.

శైలు షార్ట్‌ఫిల్మ్‌లో సోంపురం యువత

శ్రీముత్యాలమ్మతల్లి ఆశీస్సులతో ట్రైలర్ విడుదల

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం యువత సారథ్యంలో శైలు అనే షార్ట్ ఫిల్మ్ షూటింగ్ ను పూర్తి చేసిఆదివారం సాయంత్రం గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని లాంఛనంగా శైలు షార్ట్ ఫిల్మ్ ట్రైలర్ ను విడుదల చేసారు. ఈ చిత్రానికి తెరపల్లి కుమార్ నిర్మాత కాగా దర్శకుడుగా, హీరో గా గ్రామానికి చెందిన మనోజ్ నటించారు. అతిథి పాత్రలో ద్వారపూడి లక్ష్మీ నాయుడు నటించారు. ఈ చిత్రానికి ఎడిటింగ్, మ్యూజిక్ మొత్తం మొబైల్ లోనే చేసి వారి ప్రతిభను చాటారు. ఈ షార్ట్ ఫిల్మ్ ను ఈ నెల 31న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ (ఫ్రెండ్స్ ఫర్ ఎవర్) బృందం స్థానిక విలేకరులకు తెలిపారు.

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాం..ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎన్నికల్లో ఇచ్చిన 99 శాతం హామీలు నెరవేర్చి మీ ముందుకు వస్తున్నామని, మళ్లీ ఎమ్మెల్యేగా నన్ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల నాయకులతో కలిసి ఆదివారం రాత్రి మండలం లోని తిమిడి గ్రామ సందర్శన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండికి గ్రామస్తులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం కడుబండి మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా జగనన్న పాలన కొనసాగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నవరత్న పథకాలను అమలు చేసామని గుర్తు చేశారు. అవినీతి రహితంగా పేద మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.2.80లక్షల కోట్లు జమ చేశామన్నారు. ఇక నాడు-నేడు కింద పాఠశాలలు, ఆసుపత్రులు అభివృద్ధి, అర్హులందరికీ వైఎస్ఆర్ ఆసరా, రైతు భరోసా, పెన్షన్ కానుక, ఇలా అనేక పథకాలను ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా అమలు చేశామన్నారు. సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే ఒక చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి నిలిచారని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, తిమిడి ఎంపీటీసీ పడాల ధర్మారావు, వశి సర్పంచ్ బంగారు నాయుడు, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, జేసీఎస్ మండల ఇంచార్జ్ వాకాడ సతీష్, ఎస్.కోట పట్టణ అధ్యక్షుడు రెహ్మాన్, సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, సోంబాబు, మజ్జి శేఖర్ పాల్గొన్నారు.